నిజం మా నైజం...!

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

RNI NO:TELTEL/2022/81794

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 349 | శనివారం, 16 మే 2026 | పేజీలు - 8 | వెల : 3/-




## వాహనదారులకు భారీ షాక్..
## భారీగా పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు




**హైదరాబాద్ :వాస్తవ తెలంగాణ:** పశ్చిమాసియా దేశాల్లో నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతలు అంతర్జాతీయ మార్కెట్‌ను అతలాకుతలం చేస్తున్నాయి. ఈ భౌగోళిక రాజకీయ పరిణామాల ప్రభావం తాజాగా దేశీయ ఇంధన ధరలపై పడింది. గత కొంతకాలంగా స్థిరంగా ఉన్న పెట్రోల్, డీజిల్ ధరలను చమురు కంపెనీలు సవరించాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు భారీగా పెరగడంతో, దేశీయ చమురు మార్కెటింగ్ కంపెనీలు పెట్రోల్‌పై రూ.3.42 పైసలు, డీజిల్‌పై రూ.3.26 పైసలు చొప్పున పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో హైదరాబాద్ లీటర్ పెట్రోల్ ధర రూ.110.88కు, డీజిల్ ధర రూ.98.96కి చేరింది. ఇప్పటికే నిత్యావసర ధరలతో ఇబ్బంది పడుతున్న సామాన్యులకు, తాజా ఇంధన ధరల పెంపు అదనపు భారంగా మారనుంది. రవాణా ఖర్చులు పెరగడం వల్ల కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. నేటి నుంచే పెరిగిన ధరలు దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాల్లో తక్షణమే అమల్లోకి రానున్నాయి. స్థానిక పన్నులు ఆధారంగా ఒక్కో రాష్ట్రంలో ఈ ధరల మార్పు స్వల్పంగా మారే అవకాశం ఉంది.

## 'పీఎంజే' దోపిడీ కేసులో ముగ్గురి అరెస్ట్

**కార్పొరేట్ తరహా 'దోపిడీ మాఫియా' గుట్టు రట్టు**

**బీహార్ జైలు నుంచే స్కెచ్.. 'గోల్డెన్ థీఫ్' మాస్టర్ ప్లాన్ బట్టబయలు!**

**నెలనెలా జీతాలు.. ఇన్సెంటీవ్‌లు..**

**నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టిన కరీంనగర్ సీపీ గౌస్ ఆలం**




**కరీంనగర్ వాస్తవ తెలంగాణ**అది ఒక సాధారణ దోపిడీ కాదు.. పక్కా కార్పొరేట్ నెట్‌వర్క్. అక్కడ దొంగలకు నెలనెలా జీతాలు ఉంటాయి. దోచుకున్న సొమ్ములో ఇన్సెంటివ్‌లు ఉంటాయి. పక్కా ప్రణాళిక, ఆధునిక సాంకేతికత, నకిలీ గుర్తింపు కార్డులతో ఈ గ్యాంగ్ దేశవ్యాప్తంగా జ్యువెలరీ షాపులు, బ్యాంకులను టార్గెట్ చేస్తోంది. ఇందులో భాగంగానే సినిమా స్క్రీన్ ప్లేను తలపించేలా దోపిడీ చేసిన కరీంనగర్ పీఎంజే జ్యువెలరీ కేసులో పోలీసులు విస్తుపోయే నిజాలను వెలుగులోకి తెచ్చారు. ఈ భారీ దోపిడీ వెనుక ఉన్న అంతర్రాష్ట్ర ముఠాను ఛేదించి, ప్రధాన సూత్రధారులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో గురువారం మీడియా సమావేశంలో సీపీ గౌస్ ఆలం వెల్లడించారు.

**జైలు నుంచే 'గోల్డెన్ థీఫ్' ఆపరేషన్**

ఈ దోపిడీ వెనుక ఉన్నది సామాన్యుడు కాదు. బీహార్ జైలులో ఉంటూనే దేశవ్యాప్తంగా నెట్‌వర్క్ నడుపుతున్న సుభోద్ సింగ్, అలియాస్ 'ది గోల్డెన్ థీఫ్'. ఇతని ముఠాలో సభ్యులకు కంపెనీల్లో లాగే నెలకు నిర్ణీత జీతాలు చెల్లిస్తారు. అంతేకాకుండా, దోపిడీ చేసిన సొమ్ములో 10 నుంచి 15 శాతం వరకు ఇన్సెంటివ్స్ కూడా ఇస్తారు. ఈ ముఠా లోని సభ్యుల్లో దోపిడీలో పాల్గొనే సమయం వరకూ ఎవరెవరనేది వారికీ తెలి యదు. వారికి నకిలీ పేర్లు అంట గట్టి.. ఆపేర్లతోనే చలామణి అయ్యేలా చూ స్తారు. ఒక నిందితుడు పట్టు బడ్డా.. మిగిలిన వారెవరనేది తెలి యకుండా జాగ్రత్త పడతారు. ఈ మాఫియా ఒక క్రైమ్ సిండికేట్‌లాగా పని చేస్తుంది. ఆధునిక సాంకేతికతను వాడుకోవ డంలో వీరు ఆరి తేరిన వారు. సుభోద్ సింగ్ ఆదేశాల మేరకు రఘునాథ్ కర్మాకర్ (జగీరా సింగ్), రవీష్ కుమార్, రాధే, మిశ్రా, సనోజ్ ఐదుగురు నిందితులు రెండు నెలల కిందటే తెలంగాణకు చేరుకున్నారు. దొరక్కుండా ఉండేం దుకు జార్ఖండ్–బెంగాల్ సరి హద్దుల్లో మెహతాబ్‌ఖాన్ అనే వ్యక్తి వద్ద ఒక్కో సిమ్ కార్డును రూ.10వేల చొప్పున కొనుగోలు చేశారు. ముందుగా ఖమ్మం, సిద్దిపేట, పెద్ద పల్లి, కరీంనగర్ ప్రాంతా ల్లోని భారీ షోరూమ్ లపై కన్నేసి, చివరకు కరీంనగర్ పీఎంజే షాపు ను ఎంచుకున్నారు. దోపిడీకి రెండు రోజుల ముందు (మే 1న) వీరు ధర్మపురిలోని విజయలక్ష్మి గెస్ట్ హౌస్‌కు మకాం మార్చారు. మే 2న జగీరాసింగ్ మంచిర్యాల మీదుగా రైలులో మహారాష్ట్రలోని చంద్రపూర్ వెళ్లి.. గడ్ చందూర్ పరిసరాల్లో గుర్తు తెలియని వ్యక్తుల నుంచి 6 పిస్టల్స్, మ్యాగ జైన్లు తీసుకుని తిరిగి వచ్చాడు.

## 'నీట్' రద్దు...మోడీ సర్కార్ ఫెయిల్యూరే

- ఆయన హయాంలోనే 93 పేపర్లు లీక్ అయ్యాయి
- ఆందోళనలో రెండు కోట్ల మంది విద్యార్థులు
- కేంద్రం తీరుపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వైఫల్యం వల్లే నీట్ యూజీ 2026 పరీక్ష? రద్దు అయ్యిందని సీఎం ఏ రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఈ ఏకపక్ష రద్దు నిర్ణయం యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు చేశారు. గడచిని పదేండ్లలో ప్రధాని మోడీ హయాంలో 93 పేపర్లు లీక్ అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫలితంగా రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆక్షే?పించారు. నీట్ పరీక్ష? రద్దు నిర్ణయం దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందనీ, ఇది కూడా పెద్ద నోట్ల రద్దు వంటిదేనని విమర్శించారు. పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు వ్యవస్థీకృతం కావడం దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెడుతున్నాయని పేర్కొన్నారు.ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది పేరెంట్స్ నగలు అమ్మి తమ పిల్లలను నీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయించారనీ, వారి ఆశలన్నీ గల్లంతవడం బాధాకరమన్నారు. 2019 నుంచి 15 రాష్ట్రాల్లో ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రాలుగా




మారాయని ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోనే 14 పేపర్లు లీక్? అయ్యాయని గుర్తుచేశారు. 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, భారతదేశంలోని ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో వ్యవస్థీకృత లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన "ది పేపర్ లీక్ డెకేడ్" శ్వేతపత్రం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర పరీక్షల్లో 93 పేపర్ లీక్ ఘటనలు జరిగాయన్నారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దయ్యాయని తెలిపారు. నీట్–యూజీ (24 లక్షల మంది అభ్యర్థులు), యుజిసి–నెట్ (9 లక్షలు), సిఎస్‌ఐఆర్–నెట్, నీట్–పిజి రద్దు అయినట్టు గుర్తు చేశారు. 2024లో ఉత్తరప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష (16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు) కూడా కొన్ని రోజుల్లోనే రద్దైందని, ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన లీక్‌లు జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ కుంభకోణాల జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (తప్పుడు మార్గాల నివారణ) చట్టం'ను ఆమోదించినప్పటికీ, పెద్ద కుంభకోణాలు వెలుగు చూసిన తర్వాత, 2024 జూన్ వరకు దాని నోటిఫికేషన్‌ను కేంద్రం ఆలస్యం చేసిందన్నారు.

కాగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా, విద్యార్థులకు, తల్లిదండ్రులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హామీ ఇచ్చారు. నీట్ రద్దు నేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని భరోసానిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీనిచ్చారు.

## భగీరథ్ మధ్యంతర బెయిల్ పై నేడు హైకోర్టు నిర్ణయం

**వాడివేడిగా సాగిన వాదనలు.. నేడు బాధితురాలి తరపున వాదనలు**



**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ**పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ నేత బండి సంజరు కుమారుడు బండి సాయి భగీరథ్ దాఖలు చేసిన మధ్యంతర ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు శుక్రవారం తీర్పు ఇవ్వ నుంది. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచా రణను వచ్చే వారానికి వాయిదా వేసిన కోర్టు, ప్రస్తుతం అరెస్టు నుంచి తాత్కాలిక రక్షణ కల్పించాలనే అభ్యర్థనపైనే విచారణ చేస్తున్నట్లు స్పష్టం చేసింది. దీనిపైనే ఇరుపక్షాల వాదనలు పూర్తి చేసి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ మాధవీదేవి గురువారం ప్రకటించారు. పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో నమోదైన పోక్సో కేసులో అరెస్టు చేయకుండా రక్షణ కల్పించాలని కోరుతూ భగీరథ్ వేసిన పిటిషన్ తరపు సీని యర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు పూర్తి చేశారు. పిటిషనర్‌పై కేసును రద్దు చేయాలని తాము కోరడం లేదని, దర్యాప్తునకు పూర్తి సహ కారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, అరెస్టు చేయకుండా పిటిషనర్‌కు రక్షణ కల్పిం చాలని మాత్రమే కోరుతున్నామని చెప్పారు. ఎఫ్‌ఐఆర్‌లో తొలుత నమోదు చేసిన సెక్షన్లు ఏడేళ్లలోపు శిక్షకు సంబంధించినవేనని, అనం తరం కొత్త సెక్షన్లు చేర్చి కేసును తీవ్రతరం చేశారని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన అర్నేష్ కుమార్ తీర్పు ప్రకారం ఏడేళ్లలోపు శిక్ష ఉన్న కేసుల్లో అరెస్టు చేయరాదని గుర్తుచేశారు. బాధితురాలి వయసుపై కూడా అనేక సందేహా లు ఉన్నాయన్నారు. ఒక బెర్త్ డాక్యుమెంట్‌లో 2008గా, మరో పత్రంలో 2010గా నమోదు ఉందన్నారు. అలాగే 2021లో నిర్మల్‌లో నమో దైన డ్రైవింగ్ కేసులో బాధితురాలి వయసు 15 ఏళ్లుగా నమోదు చేశారని, దీని ప్రకారం ఆమె వయసు 19–20 ఏళ్లు మధ్య ఉంటుంద న్నారు. ఆమె మేజర్ అయ్యే అవకాశాలున్నా యని పేర్కొన్నారు. ఒకవేళ ఆమె మైనర్ అయినప్పటికీ, సంఘటన జరిగినట్లు చెబుతున్న తేదీ నుంచి నాలుగు నెలల తర్వాత మాత్రమే ఫిర్యాదు చేయడాన్ని తీవ్రంగా పరిగణించాలని కోరారు.

## బండి సంజయ్, కిషన్ రెడ్డి దొంగ ఓట్లతోనే గెలిచారు: కాంగ్రెస్

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** మూడో దఫా ఓటర్ల జాబితా సవరణకు కేంద్ర ఎన్నికల సంఘం



సిద్ధమైన విషయం తెలిసిందే. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్‌ఐఆర్ మూడో దశ నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. వచ్చే నెల 21 నుంచి తెలంగాణలో సర్ ప్రక్రియ మొదలు కానుంది. ఈక్రమంలోనే కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డిని కలిశారు. రాష్ట్రంలో జరిగే సర్ ప్రక్రియపై ఎస్ఈసీకి వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ .. 14 రాష్ట్రాల్లో ఎస్‌ఐఆర్ ఓట్ల జోరీ జరిగిందని బెంగాల్ ఎన్నికలే నిదర్శనం అని టీపీసీసీ చీఫ్ ఆరోపించారు. తెలంగాణలో బండి సంజయ్, కిషన్ రెడ్డి దొంగ ఓట్లతోనే గెలిచారన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు ఎన్నికలు లేవని ఎస్‌ఐఆర్ ప్రక్రియ ఏడాది పొడవున చేయాలని డిమాండ్ చేశారు. సి.సుదర్శన్ రెడ్డితో కాంగ్రెస్ నేతలు సమావేశం అయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో జరిగే సర్ ప్రక్రియపై ఎస్ఈసీకి వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ .. సర్ ప్రక్రియ పారదర్శకంగా చేయాలని కోరినట్లు తెలిపారు.

## జులై 31న కోర్టుకు రండి



**వాస్తవ తెలంగాణ**రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేస్ కేసును ఏసీబీ అధికారులు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలోనే జులై 31తేదీన తమ ఎదుట హాజరుకావాలనీ ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టు ఐదుగురు నిందితులకు గురువారం నోటీసులు జారీ చేసింది. నోటీసులు అందుకున్న వారిలో ఈ కేసులో ప్రధాన నిందితుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్ఎండీఏ మాజీ ప్రత్యేక కార్యదర్శి, ప్రస్తుత మున్సిపల్ వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ సీఈఓ బీఎల్ఎన్‌రెడ్డి, క్రీడల ప్రత్యేక సలహాదారు కిరణ్ మల్లేశ్వర్‌రా వుతో పాటు ఎఫ్ఈఓ సంస్థలు ఉన్నాయి. 2023లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫార్ములా ఈ కార్‌రేసు నిర్వహణకోసం హెచ్ఎండీఏ రూ. 56కోట్లను లండన్‌లోని ఎఫ్ఈఓ సంస్థకు పంపించి ఫెమా చట్టాన్ని ఉల్లంఘించిందని ఏసీబీ అధికారులు కేసును నమోదు చేసిన విషయం తెలిసిందే. ఆర్‌బీఐ నిబంధనలను ఉల్లంఘించి అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ మౌఖిక ఆదేశాల మేరకు హెచ్ఎండీఏలో ఉన్న ప్రత్యేక కార్యదర్శి అరవింద్‌కుమార్, సీఈఓ బీఎల్ఎన్ రెడ్డిలు అంత పెద్ద మొత్తంలో డబ్బులను ఎఫ్ఈఓకు పంపించారనీ ఏసీబీ కోర్టులో వేసిన చార్జిషీట్‌లో ఆరోపించింది.

# 'పీఎంజే' దోపిడీ కేసులో ముగ్గురి అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

**ఆ రోజు ఏం జరిగింది?**

మే 3వ తేదీన ధర్మపురి నుంచి రెండు బైక్‌లపై బయలు దేరిన నిందితులు, వెలిచాల ఎక్స్ రోడ్ వద్ద నకిలీ నంబర్ ప్లేట్లు మార్చారు. ఆ తర్వాత పక్కా వ్యూహంతో షాపులోకి ప్రవేశించారు. ముందుగా రాధే అనే నిందితుడు కస్టమర్‌లా లోపలికి వెళ్లి పరిస్థితిని గమనించాడు. అతని నుంచి సిగల్ అందగానే మిగిలిన వారు పిస్టల్స్‌తో లోపలికి చొరబడి సిబ్బందిని బెదిరించారు. స్టాఫ్ అడ్డుకోవడానికి ప్రయత్నించ గా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో నలుగురు సిబ్బంది గాయపడ్డారు. 161.4 తులాల బంగారం, 112 క్యారెట్ల వజ్రాభరణాలను బ్యాగుల్లో నింపుకుని పరారయ్యారు. **సినిమా ఫక్కీలో ఎస్కేప్ ప్లాన్!** దోపిడీ అనంతరం పోలీసులను ముప్పు తిప్పలు పెట్టేలా దుండగుల ఎస్కేప్ ప్లాన్ సాగింది. ఒక బ్యాగ్‌ను దొంగతనం సమయంలో ఆందోళనలో షాపులోనే వదిలేసినా.. మిగిలిన బ్యాగ్‌తో పల్సర్, అపాచీ బైక్‌లపై ధర్మపురికి చేరారు. ముగ్గురు నిందితులు రవీష్ కుమార్, రాధే, సునోజ్ పల్సర్ బైక్‌ను ధర్మపురి గోదావరి ఒడ్డున వదిలేసి, నదిని దాటి మంచిర్యాల నుంచి రైలులో బీహార్‌కు పరారయ్యారు. జగీరా సింగ్, మిశ్రా అపాచీ బైక్‌పై గుండాల అడవుల్లోకి వెళ్లి, అక్కడ ముందుగా సిద్ధంగా ఉన్న ఒక తెల్లటి క్రెటా కారుకు నగలు, బైక్ అప్పగించి వారు కూడా రైలులో పరారయ్యారు. **పోలీసుల వేటలో దొరికిన కీలక నిందితులు**

సీపీ గౌస్ ఆలం నేతృత్వంలో ఐదు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. సీసీటీవీ ఫుటేజ్, సెల్ టవర్ డంప్, ఇతర సాంకేతిక నిఘా ఆధారంగా మొత్తం ముఠా గుట్టును విప్పారు. ఈ ముఠా లీడర్ సుభోద్ సింగ్ (మాస్టర్ మైండ్) ప్రస్తుతం జైలులో ఉన్నా దేశవ్యాప్తంగా భారీ దోపిడీలకు స్కెచ్ వేసినట్టు తేల్చారు. ఈ దోపిడీలో లాజిస్టిక్స్, ఫైనాన్స్, రెక్కీ, డ్రైవింగ్.. ఇలా వేర్వేరు పాత్రలు పోషించిన మొత్తం 13 మంది నిందితులను గుర్తించారు. వీరిలో ప్రధాన నిందితుడు జగీరా సింగ్‌ను మే 13న సాయంత్రం 4 గంటలకు వెలిచాల ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు అరెస్టు చేశారు. మరో ఇద్దరిని (రవీష్ కుమార్, మెహతాబ్ ఖాన్) బీహార్, బెంగాల్‌లో అదుపులోకి తీసుకుని ట్రాన్సిట్ వారెంట్‌పై నగరానికి తీసుకొచ్చారు. వీరి నుంచి రూ.51వేలు, నకిలీ ఆధార్ కార్డులు, ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. దోపిడీలో ప్రత్యక్షంగా పాల్గొన్న రాధే, మిశ్రా, సనోజ్‌తోపాటు.. లాజిస్టిక్ ఏర్పాట్లు చేసిన వ్యక్తి, ఆపరేషన్ కో–ఆర్డినేటర్, క్రెటా కారు డ్రైవర్, డబ్బు సమకూర్చిన ఫైనాన్షియర్ సహా మొత్తం 10 మంది కోసం పోలీసు బలగాలు గాలిస్తున్నాయి. పట్టుబడిన నిందితుల్లో రఘునాథ్ కర్మాకర్ (జగీరా సింగ్)పై వివిధ రాష్ట్రాల్లో 7 హత్య, దోపిడీ కేసులు ఉన్నాయి. మరో నిందితుడు రావిష్ కుమార్‌పై 15 క్రిమినల్ కేసులు (దోపిడీ, హత్య) నమోదయ్యాయి.

# భగీరథ్ మధ్యంతర బెయిల్ పై నేడు హైకోర్టు నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదులో భగీరథ్, బాధితురాలు రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లు ప్రస్తావించారని చెప్పారు. గత ఏడాది జూన్‌లో పరిచయం ప్రారంభమై, డిసెంబర్ చివరిలో విభేదాలు వచ్చినట్లు ఫిర్యాదులో ఉందన్నారు. అయితే జనవరి 1న సంఘటన జరిగిందని చెబుతూ మే 8 వరకు ఫిర్యాదు చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందని వాదించారు. కేసు తీవ్రతను తగ్గించి చూపడం లేదనీ, కానీ నిందితుడి హక్కులను కూడా కోర్టు రక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. కేసు మెరిట్స్‌లోకి వెళ్ల కుండా, అరెస్టు నుంచి మాత్రమే రక్షణ కోరుతు న్నామని స్పష్టం చేశారు.దర్యాప్తుకు హాజరైన వెంటనే పోలీసులు కస్టడీలోకి తీసుకునే అవకాశ ముందని, అందువల్ల మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోర్టును అభ్యర్థించారు. విచారణ సందర్భంగా న్యాయమూర్తి, తొలుత నమోదు చేసిన సెక్షన్లలో తర్వాత మార్పులు ఎందుకు చేశారో పోలీసులను ప్రశ్నిం చారు. దీనిపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావు స్పందిస్తూ, బాధితురాలి 161 స్టేట్‌మెంట్ నమోదు చేసిన తర్వాతే కొత్త సెక్షన్లు చేర్చామని తెలిపారు. ఈ నెల 8న రాత్రి బాధితురాలి తల్లి ఫిర్యాదు ఇవ్వగా, మరుసటి రోజు బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసిన అనంతరం కేసులో అభియోగాల్లో మార్పులు చేసినట్లు కోర్టుకు వివ రించారు. బాధితురాలి తల్లి తరఫున సీనియర్ న్యాయవాది పప్పు నాగేశ్వర్‌రావు వాదిస్తూ, పోక్సో కేసుల్లో నిందితులకు రక్షణ కల్పించడా నికి అవకాశం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొ ంటున్న నిందితుడు అరెస్టు కావాల్సిందేనని తెలి పారు. కేంద్ర మంత్రి కుమారుడు కావడం వల్లే ఇప్పటివరకు అరెస్టు కాలేదని ఆరోపించారు. పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లినప్పటికీ వెంటనే స్వీకరించ లేదని, అదే సమయంలో పిటిషనర్ కరీం నగర్ పోలీస్ స్టేషన్‌లో బాధితురాలిపై ఫిర్యాదు చేశా రని కోర్టుకు తెలిపారు. బాధితురాలు 2008లో పుట్టినా, 2010లో పుట్టినా మైనరేనని పేర్కొ ంటూ, పిటిషనర్ పరారీలో ఉన్నందున అత్య వసరంగా మధ్యంతర బెయిల్‌పై విచారణ చేపట్టాల్సిన అవసరం లేదన్నారు. కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం ఇవ్వాలని, విచారణను వాయిదా వేయాలని కోరారు. ఇరుపక్షాలపై అసహనం విచారణ సందర్భంగా ఇరువర్గాల న్యాయ వాదుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. బాధితురాలి తరఫు న్యాయవాది "నేరస్తుడు", "జైలుకు వెళ్లాల్సిందే" అని వ్యాఖ్యానించడంపై పిటిషనర్ తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆరోపణలు నిరూపితం కాకముందే నేరస్తుడిగా పేర్కొనడం చట్ట విరుద్ధమని అన్నారు. ఇప్పటికే కేంద్ర మంత్రి, పిటిషనర్ ఫొటోలతో పోస్టర్లు వెలిశా యని, విచారణ పూర్తికాకముందే నేరస్తుడిగా ముద్ర వేయడం సరికాదన్నారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుని, ఇరుపక్షాలు సంయమనం పాటించాలని సూచించారు. వ్యక్తిగత ఆరోపణలు కొనసాగితే కేసును మరో న్యాయమూర్తికి బదిలీ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. న్యాయవాదులు తమ కక్షిదారు ల తరఫున మాత్రమే వాదనలు వినిపించాలని, వ్యక్తిగత స్థాయికి తీసుకెళ్లవద్దని సూచించారు. అదేవిధంగా బాధితురాలి వయసుకు సంబం ధించిన పూర్తి వివరాలను సమర్పించాలని పోలీసులను ఆదేశించారు. 2021లో నమోదైన డ్రైవింగ్ కేసులో బాధితురాలి వయసు 15 ఏళ్లుగా నమోదు చేశారా లేదా అన్న అంశంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. అలాగే బాధితురాలి జనన తేదీపై కూడా పూర్తి వివరాలు సమర్పిం చాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను శుక్ర వారానికి వాయిదా వేశారు.

## మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గేటెడ్ కమ్యూనిటీలను సందర్శించిన చేవెళ్ల జోన్ డిసిపి యోగేష్ గౌతమ్...



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గేటెడ్ కమ్యూనిటీలను చేవెళ్ల జోన్ డిసిపి యోగేష్ గౌతమ్ శుక్రవారం సందర్శించారు ఆయా గేటెడ్ కమ్యూనిటీలలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల పనితీరును, అందుబాటులో ఉన్న భద్రత వ్యవస్థలను ఎంట్రీ మరియు ఎగ్జిట్ భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ గేటెడ్ కమ్యూనిటీలలో పనిచేసే సెక్యూరిటీ గార్డులు మరియు ఇతర సిబ్బందిని పరస లో నమోదు అయిన సెక్యూరిటీ ఏజెన్సీల నుండి మాత్రమే సెక్యూరిటీ గార్డులను మాత్రమే విధుల్లోకి తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా కమ్యూనిటీలలోకి ప్రవేశించే ప్రతి వ్యక్తిని మరియు వాహనం వివరాలను విజిటర్ మేనేజ్మెంట్ రిజిస్టర్/ డిజిటల్ ఎంట్రీ సిస్టం లోకి తప్పనిసరిగా నమోదు చేయాలని, వారి పూర్తి వివరాలు, మొబైల్ నెంబర్లు మరియు గుర్తింపు పత్రాల వివరాలు భద్రపరచాలని తెలిపారు. కమ్యూనిటీలలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు నిరంతరం సక్రమంగా పనిచేసే విధంగా నిర్వహణ చేయాలని సూచించారు. అన్ని ప్రధాన రహదారులు ప్రవేశ ద్వారాలు పార్కింగ్ ప్రదేశాలు మరియు సాధారణ ప్రాంతాలు పూర్తిగా సిసి సీసీ కెమెరాల నిఘా లో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా సీసీ కెమెరాలు రికార్డింగ్ కనీసం నిర్దిష్ట కాలం పాటు భద్రపరచాలని రాత్రి వేళలో భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అనుమానస్పద వ్యక్తులు, కొత్తగా అద్దెకు వచ్చినవారు, గృహ సహాయకులు, డ్రైవర్లు మరియు ఇతర కార్మికుల వివరాలను సమీప పోలీస్ స్టేషన్కు అందజేయాలని సూచించారు. భద్రతాపరంగా ప్రతి గేటెడ్ కమ్యూనిటీ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని డీసీపీ తెలిపారు. అనంతరం మోకిలా పోలీస్ స్టేషన్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసులు, పెండింగ్ విచారణలు, పిటీషన్లు, మరియు రికార్డుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. కేసుల దర్యాప్తులను వేగవంతంగా పూర్తి చేయాలని పలు సూచనలు చేశారు.




## ఉద్యం రిజిస్ట్రేషన్ పై అవగాహన నిర్వహించిన... శంకర్ పల్లి మున్సిపల్ కమిషనర్ యోగేష్




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శుక్రవారం శంకర్ పల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని రేవతి హై స్కూల్ ఉన్నత పాఠశాలలో శంకర్ పల్లి మున్సిపాలిటీ కమిషనర్ ఎ. యొగెశ్ ఆధ్వర్యంలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటనారాయణ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాలు బ్యాంకు నుండి లోన్లు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించా రు. చిన్న, చిన్న పరిశ్రమలు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేసు కుంటే పరిశ్రమకు గుర్తింపు లభించి భవిష్యత్తులో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా డీఎంసీ అశోక్, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ట్రైనర్ ప్రత్యూష, ఎ.డి.ఎం.సి. శ్రీలత టి.ఎం.సి. వినోద్ కుమార్, డీఈవో శశాంక్, మెప్మా ఆర్పీలు, ఎస్ఎచ్జీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీకి కేంద్ర విద్యాశాఖ మంత్రి బాధ్యత వహించాలి: రవి రాజ్ రాథోడ్




**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన NEET (నీట్ యు జీ) పరీక్షా (UG) examination పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని రవి రాజ్ రాథోడ్ డిమాండ్ చేశారు. ఎన్ బి ఎమ్ ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడిగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా సుమారు 23 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్ష రాశారని, పేపర్ లీకేజీ ఘటనతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని అన్నారు. డాక్టర్ కావాలనే ఆశతో పరీక్ష రాసిన లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తన పారదర్శకతను నిరూపించుకోవడంలో విఫలమైందని విమర్శించారు. ఈ ఘటనకు పాల్పడిన విద్యా మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. ఈ వ్యవహారంపై గౌరవ సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా న్యాయమూర్తితో విచారణ జరిపించి, లీకేజీలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. ఈ ఘటన కేంద్ర ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని బయటపెడుతోందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విద్యా వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తు రక్షణకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## కౌన్సిలర్ తో పాటు కో- ఆప్షన్ సభ్యులు కూడా మునిసిపాలిటీ అభివృద్ధికి పాటుపడాలి..... మున్సిపల్ చైర్ పర్సన్ సాత ప్రవీణ్ కుమార్






**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపికైన కో- ఆప్షన్ సభ్యులచే మున్సిపల్ చైర్ పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం వారిని శాలవతో సత్కరించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ కౌన్సిలర్ తో పాటు కో- ఆప్షన్ సభ్యులు కూడా మునిసిపాలిటీ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. శంకర్ పల్లి మున్సిపాలిటీ లో మిగిలిపోయిన అభివృద్ధి పనులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జూలకంటి శ్వేత పాండురంగారెడ్డి, మున్సిపాలిటీ మేనేజర్ అర్జున్ కుమార్, కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ పేరుతో అక్రమంగా ఓట్లు తొలగిస్తున్నారు ఎమ్మెల్యే కృష్ణారావు

**కూకట్ పల్లి మే 15 (వాస్తవ తెలంగాణ )** కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే కృష్ణా రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ పేరుతో అక్రమంగా ఓట్లు తొలగిస్తున్నారంటూ బూతు లెవెల్ స్థాయిలో తనిఖీలు చేపట్టి ఓట్ల పై నిర్ణయం తీసుకోవాల్సిన అధికారులు, క్షేత్ర స్థాయిలో పరిశీలించకుండానే ఓట్లను తొలగిస్తున్నారు అని అన్నారు.ఇప్పటి వరకు ఫతే నగర్ డివిజన్ లో 351 నుండి 366 నంబర్ బూతులలోని గౌతం నగర్, మాధవి నగర్, నాగార్జున కాలనీ, శోభన కాలనీ, పైప్ లైన్ రోడ్ లలో ఓట్లను తొలగించారు అని వివరించారు.... సుమారు 40 వేల ఓట్లను తొలగించారు అని చెప్పారు. సంబంధించి ఆధారాలతో సహా జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసాము అని క్షేత్ర స్థాయి పరిశీలన లేకుండా ఓట్లను తొలగిస్తే చూస్తూ ఊరుకునేది లేదు అని హెచ్చరించారు.డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే కేటీఆర్ కు మూడు నెలల ముందు ఏసీబీ కోర్టు నోటీసులు మరియు ప్రజా సమస్యలపై ప్రశ్నించే కేటీఆర్ ని తట్టుకోలేక నోటీసులు ఇచ్చారు అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని భయభ్రాంతులకు గురిచేసిన కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు భయపడరు అని అన్నారు రాబోయే ఎన్నికల్లో ప్రజలు రెండు పార్టీలకు గుణపాఠం చెప్తారు అనే భయంతోనే ఓట్లు తొలగిస్తున్నారు అని ఈ సందర్భంగా వివరించారు.





# స్ట్రాటజిక్.. యాక్షన్ ప్లాన్!

## ఫారెన్ టూర్‌లో భారత ప్రధాని

- ఆరు రోజులు, ఐదు దేశాల్లో టూర్
- యూఏఈ పర్యటనలో చమురు దిగుమతులపై చర్చ
- టెక్నాలజీ పవర్ హౌస్ గురించి నెదర్లాండ్స్‌తో మంతనాలు
- ఇన్నోవేషన్-రక్షణ రంగంలో అవకాశాలపై స్వీడన్‌లో మాటామంతి
- 43 ఏళ్ల తర్వాత నార్వే పర్యటనకు భారత ప్రధాని
- జాయింట్ స్ట్రాటజిక్ యాక్షన్ ప్లాన్‌పై ఇటలీ ప్రధానితో మోదీ టాక్స్

ప్రపంచ దేశాల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ, భారత ప్రధాని నరేంద్ర మోదీ అత్యంత కీలకమైన విదేశీ పర్యటనకు శ్రీకారం చుట్టారు. మే 15 నుంచి 20 వరకు ఐదు దేశాల్లో సాగే ఈ పర్యటన కేవలం దౌత్య సంబంధాల కోసం మాత్రమే కాదు అంతర్జాతీయ సంక్షోభం నుంచి భారత్‌ను సురక్షితంగా ఉంచే ఒక మాస్టర్ ప్లాన్.పశ్చిమాసియాలో ఇరాన్ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు పెరుగుతున్ననేపథ్యంలో దేశానికి అవసరమైన చమురు, వాయువు, రక్షణ వనరులను సమకూర్చుకోవడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశం. ఆరు రోజుల్లో ఆయన ఐదు దేశాల్లో పర్యటించనున్నారు. యూఏఈ చమురు నిల్వల నుంచి.. 43 ఏళ్ల తర్వాత నార్వేతో సరికొత్త బంధం వరకు.. ఈ పర్యటన ఎంతో కీలకం.



### నెదర్లాండ్స్: టెక్నాలజీ పవర్ హౌస్

మే 1517 తేదీల్లో ప్రధాని నెదర్లాండ్స్‌లో పర్యటిస్తారు. 2017 తర్వాత మోదీ అక్కడ పర్యటించడం ఇదే తొలిసారి. భారత్‌ను గ్లోబల్ సెమీకండక్టర్ హబ్‌గా మార్చాలన్న లక్ష్యంలో నెదర్లాండ్స్ సహకారం కీలకం. గ్రీన్ హైడ్రోజన్, స్మార్ట్ వాటర్ మేనేజ్ మెంట్‌లో ఆ దేశంకున్న నైపుణ్యాన్ని భారత్ వినియోగించుకోనుంది. యూరప్‌లో భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వాముల్లో నెదర్లాండ్స్ ఒకటి. దాదాపు 27.8 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత పెంచడమే లక్ష్యం.

### యూఏఈతో ఒప్పందాలు



ప్రధాని మొదటగా యూఏఈలో పర్యటిస్తారు. ఇది మోదీకి అక్కడ ఎనిమిదవ పర్యటన కావడం.. ఇరు దేశాల మధ్య ఉన్న సాన్నిహిత్యానికి నిదర్శనం. అమెరికాఇరాన్ ఉద్రిక్తతల వల్ల చమురు సరఫరాకు ఆటంకం కలగకుండా యూఏఈ అధ్యక్షుడు షేఖ్ మహమ్మద్ బిన్ జాయెద్‌తో మోదీ చర్చిస్తారు. భారత్‌లో ప్రస్తుతం 5.33 MMT సామర్థ్యం గల చమురు నిల్వలు ఉన్నాయి. వీటిని మరో 6.5 MMT పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. దీని కోసం యూఏఈకి చెందిన ADNOC కంపెనీతో కీలక ఒప్పందాలు జరగనున్నాయి. యూఏఈలో నివసిస్తున్న 45 లక్షల మంది భారతీయుల భద్రత, ఉపాధి అంశాలు కూడా చర్చకు రానున్నాయి.



### స్వీడన్: ఇన్నోవేషన్ – రక్షణ

మే 1718 తేదీల్లో స్వీడన్‌లోని గోథెన్‌బర్గ్‌లో ప్రధాని పర్యటన సాగుతుంది. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్‌తో కలిసి ప్రధాని మోదీ పారిశ్రామికవేత్తలతో భేటీ అవుతారు. రక్షణ రంగంలో మేక్ ఇన్ ఇండియాను ప్రోత్సహించడం, అంతరిక్ష పరిశోధనలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో స్వీడిష్ పెట్టుబడులను ఆకర్షించడంపై దృష్టి పెడతారు.

### నార్వే: 43 ఏళ్ల నిరీక్షణకు తెర

నార్వే పర్యటన ఈ ట్రిప్‌లోనే అత్యంత చారిత్రాత్మకమైనది. 1983 తర్వాత ఒక భారత ప్రధాని నార్వే వెళ్లడం ఇదే మొదటిసారి. ఓస్లోలో జరిగే ఈ సమావేశంలో ఐదు నార్డిక్ దేశాల (డెన్మార్క్, ఫిన్లాండ్, ఐస్‌లాండ్, స్వీడన్, నార్వే) ప్రధానులతో మోదీ భేటీ అవుతారు. నార్వే ప్రభుత్వ పెన్షన్ ఫండ్ ఇప్పటికే భారత్‌లో 28 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టింది. ఈ పెట్టుబడులను క్లీన్ ఎనర్జీ, మౌలిక సదుపాయాల రంగాలకు మళ్లించేలా చర్చలు సాగుతాయి.

### జార్జియా మెలోనీతో కీలక భేటీ

పర్యటన ముగింపు దశలో మే 20న ఇటలీలో మోదీ పర్యటిస్తారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీతో కలిసి జాయింట్ స్ట్రాటజిక్ యాక్షన్ ప్లాన్ 202529 అమలును సమీక్షిస్తారు. ఇటీవల ముగిసిన భారత్ఈయూ ఎఫ్‌టీఏ చర్చల నేపథ్యంలో ఇటలీ నుంచి భారత్‌కు వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పెంచడంపై ఒప్పందాలు జరగనున్నాయి. కాగా ప్రపంచం యుద్ధ వాతావరణంలో ఉన్నప్పుడు, దేశంలో వంటగ్యాస్, పెట్రోల్ ధరలు పెరగకుండా చూడాలన్నా, నిరంతర ఇంధన సరఫరా జరగాలన్నా ఈ దేశాల మద్దతు భారత్‌కు అత్యవసరం. అందుకే ప్రధాని ఆయా దేశాల్లో పర్యటిస్తారు.

# పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలు తారా ప్రభుత్వ కళాశాల




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డిలో జిల్లా తార ప్రభుత్వ కళాశాలప్రజా ప్రజాపాలన ప్రగతి పాలనలో భాగంగా విద్యా వారోత్సవాలలో ఐదవ రోజు కళాశాలలో లైబ్రరీ మరియు ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ,పుస్తక రివ్యూ వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పుస్తకాలు విజ్ఞానాన్ని పెంపొందించే విజ్ఞాన సంపదని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపినారు. లైబ్రరీ మరియు ఇన్ఫర్మేషన్ అధికారి డాక్టర్ ఆర్థర్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు అన్ని రకాల పుస్తకాలు కలిగిన అతిపెద్ద లైబ్రరీ సదుపాయం అందుబాటులో ఉందని, ఇందులో పాఠ్య సంబంధించిన పుస్తకాలతో పాటు, వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే అన్ని పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపినారు. కళాశాల విద్యార్థులు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని, పుస్త కాల ద్వారా అపారమైన జ్ఞానము పెంపొందించబడుతుందని, ఆధునిక కాలంలో సాంకేతిక పరిజ్ఞానము అభివృద్ధి చెందుతున్న కాలంలో వ్యక్తి యొక్క మనసు ప్రశాంతతను పెంపొందించేవి, మానసిక సామర్థ్యాన్ని పెంపొందించి విజ్ఞానాన్ని పెంపొందించేవి కేవలం పుస్తకాలు మాత్రమేనని, వీటిని ప్రతి ఒక్కరూ చదవడం అలవాటుగా చేసుకోవాలని తెలిపినారు .పుస్తకాలు విజ్ఞానాన్ని అందించడమే కాకుండా మానసిక ప్రశాంతతకు తోర్పడతాయని, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని, సంస్కృతిక సంపదను పెంపొందించుటకు, ప్రస్తుత తరం చరిత్రను తెలుసుకొని భవిష్యత్తు తరాలకు అందించడానికి మార్గదర్శకాలు పుస్తకాలేనని తెలిపినారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా కళాశాలలో లైబ్రరీ డిపార్ట్మెంట్ వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నిర్మల ,లైబ్రరీ మరియు ఇన్ఫర్మేషన్ అధికారి డాక్టర్ ఇనోక్ ఆర్థర్ ,వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు ని కలిసి న కమ్మ కార్పొరేషన్ చేర్మెన్ బండి రమేష్



**కూకట్ పల్లి మే 15 (వాస్తవ తెలంగాణ )కూకట్ పల్లి** టిపిసిసి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ శుక్రవారం రాష్ట్ర సచివాలయం లో ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకే ఇచ్చి శాలువాతో మంత్రిని రమేష్ సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి రమేష్ ని అభినందించారు. కార్పొరేషన్ ద్వారా వచ్చే నిధులను ఉపయోగించి పేద ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

# నూతన సిసి రోడ్డు పనులను పరిశీలించినా కప్పెరా సాయి కిరణ్ గౌడ్..




**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం శుక్రవారం ఉమ్మడి మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మపురి కాలనీ లో నూతన సిసి రోడ్ పనులను ఉమ్మడి మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో కాలనీ నాయకులు చారి ఉపేందర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి ప్రాంతంలో పరిశ్రమలస్థాపనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ విశేష కృషి









**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాఇందిరాగాంధీ మొదలు ఇప్పటి వరకు పారిశ్రామికాభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి రానున్న రోజుల్లో సంగారెడ్డి ప్రాంతానికి మరిన్ని పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నాం కేజేఎస్ పరిశ్రమ వల్ల 1,600 మందికి ప్రత్యక్షంగా ఉపాధి దొరక నుంది సంగారెడ్డి ప్రజలను నన్ను ఓడిగొట్టినందునే నిర్మలకు టీజీఐఐసీ ఛైర్ పర్సన్ పదవివచ్చింది సంగారెడ్డి ప్రాంతంలో పరిశ్రమల స్థాపన విషయమై ఏడాది కాలంగా ఎంతో కృషి చేస్తూ వస్తున్నాంసీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు దామోదర్ రాజనర్సింహ సహకారం వల్ల వేగంగా పనులు జరుగుతున్నాయి సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం తొగర్ పల్లి గ్రామంలో కేజేఎస్ పరిశ్రమ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర్ రాజనర్సింహ, ఎంపీలు సురేష్ షెట్కార్, మాధవనేని రఘునందన్ రావు, ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, కేజేఎస్ సంస్థ ఎండీ గిరీష్ తదితరులు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడారు. ఈ రోజు నాకు చాలా సంతోషంగా ఉంది. సంగారెడ్డి లో వేల మంది మహిళలకు ఉపాధి కల్పించే పరిశ్రమ రావడం సంతోషంగా ఉంది. సంగారెడ్డి ప్రజలు నన్ను ఓడించినందుకు నిర్మలకు టీజీఐఐసీ ఛైర్ పర్సన్ పదవి వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర్ రాజనర్సింహ ఈ నిర్ణయం తీసుకున్నారు. నన్ను అడగకుండానే వారు నిర్మలకు టీజీఐఐసీ ఛైర్ పర్సన్ పదవి ఇచ్చారు. సంగారెడ్డి ప్రాంతంలోఈ పరిశ్రమల స్థాపన జరగాలి. ఎక్కువ మందికి ఉపాధి దొరకాలి అనే లక్ష్యంతో మేం ఏడాది కాలంగా అన్ని రకాల ప్రయత్నాలు చేస్తూ వచ్చాం. ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నాంఈ క్రమంలో తాము పరిశ్రమ పెడతామని కేజేఎస్ సంస్థ ఎండీ గిరిష్ ముందుకొచ్చారు. పరిశ్రమ వల్ల ఎంత మందికి ఉపాధి వస్తుందని నేను ఆయనను అడిగాను. 1,600 మందికి ఉపాధి దొరుకు తుందని, అందులోనూ 1,000 మంది మహిళలకు అవకాశం ఉంటుందని ఆయన నాకు చెప్పారు. ఈ పరిశ్రమ వల్ల ప్రధానంగా తొగర్ పల్లి, అలియాబాద్, కొండాపూర్ ప్రాంతాల వారికి ఉపాధి దొరుకుతుంది. వీరితో పాటు సంగారెడ్డి చుట్టుపక్కల ఉన్న వారికి కూడా ఉపాధి లభించనుంది ఇదొకచక్కని అవకాశంసీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు కూడా మాకు ఫ్రీడం ఇచ్చారు. పనులు వేగంగా జరిగేలా వారు అధికారులకు సూచనలు చేశారు. దీంతో పరిశ్రమల స్థాపన వేగంగా జరుగుతోంది.సంగారెడ్డికి చాలా పెద్ద చరిత్ర ఉంది. నాడు ఇందిరా గాంధీ మెదక్ ఎంపీగా, ప్రధానిగా ఉంటూ ఈ ప్రాంతంలో బీడీఎల్, ఓడీఎఫ్ లాంటి ఎన్నో పరిశ్రమలు స్థాపిం చారు. అనంతర కాలంలో బాగారెడ్డి పి.రామ చంద్రారెడ్డిఅలాగే మంత్రి దామోదర్ రాజనర్సింహ తండ్రి కూడా ఈ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేశారు.

## ఘనంగా జనగీతిక పుస్తకావిష్కరణ


### లోకకవి డాక్టర్ అందెశ్రీ స్మృతికి 67 మంది కవుల అక్షరాంజ



**కూకట్ పల్లి మే 15 (వాస్తవ తెలంగాణ )**లోకకవి డాక్టర్ అందెశ్రీ సాహిత్య సేవలను స్మరించుకుంటూ 67 మంది కవులు రచించిన కవితా సంకలనం 'జనగీతిక' పుస్తకాన్ని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. సాహిత్య, సాంస్కృతిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం కవులు, రచయితలు, కళాకారుల సమక్షంలో విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి ఏవో డాక్టర్ పి విజయ్ కుమార్ 'జనగీతిక' సంకలన సంపాదకులు డాక్టర్ తిరునగరి శ్రీనివాస్, తొలి ప్రతి స్వీకర్త ప్రముఖ కవి రేడియం, సినీ గేయ రచయిత మౌనశ్రీ మాలిక్, సినీ దర్శకులు నామల రవీంద్ర సూరి, ప్రముఖ గాయకులు దేవత సుధాకర్, కవి--రచయిత మిద్దె సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అందెశ్రీ సాహిత్యం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు. అలాంటి మహోన్నత కవిని స్మరిస్తూ కవులు అక్షరాంజలిగా ఈ సంకలనాన్ని వెలువరించడం అభినందనీయమని కొనియాడారు. 'జనగీతిక'లోని కవితలు అందెశ్రీ ఆలోచనా ప్రపంచాన్ని, ప్రజాస్వామ్య భావజాలాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఆయన అన్నారు.

## కీసర సర్కిల్ లో పెండింగ్ పనులపై ఎంఎంసి వినయ్ కృష్ణారెడ్డి వినతి .. పీసరి మహిపాల్ రెడ్డి..

- శామీర్పేట లో వ్యర్థాల నిర్వహణ ప్రత్యమ్నాయా చూపండి..
- 17పనులకు 14.25 కోట్లా ప్రతిపాదనలు సమర్పించినా పీసరి మహిపాల్ రెడ్డి..




**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా మల్కాజ్ గిరి మున్సిపల్ కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి .తూంకుంట మున్సిపాలిటీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమై, అనంతరం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్‌లో చేరిన శామీర్‌పేట్ డివిజన్--300కు సంబంధించి, గత మున్సిపాలిటీ పాలన సమయంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా చేపట్టాల్సిన దేవరాయంజల్, పోతాయిపల్లి, మందాయిపల్లి, శివశివాని కాలనీ ప్రాంతాల రోడ్లు మరియు డ్రైనేజీ పనులకు సంబంధించిన 27 వర్క్సుకు రూ. 14.25 కోట్ల ప్రతిపాదనలు సమర్పించడం జరిగినది. ఈ నేపథ్యంలో శామీర్‌పేట్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు సంబంధించిన శాంక్షన్స్ మంజూరు చేసి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి ని కలిసి విన్నవించడం జరిగింది.అలాగే శామీర్‌పేట్ డివిజన్ పరిధిలో డంపింగ్ యార్డ్ సౌకర్యం లేకపోవడంతో వ్యర్థాల నిర్వహణ సక్రమంగా జరగక, అనేక ప్రాంతాల్లో చెత్త పేరుకుపోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దుర్వాసన, పారిశుధ్య సమస్యల కారణంగా స్థానికులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని కమిషనర్ ని కోరడం జరిగింది.

## ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి ఆకస్మిక తనకి.. జన గణన లో పాల్గొన్న కమిషనర్ శ్రీహరి..

### --- పాల్గొన్నా శానిటేషన్ సూపర్ సుదర్శన్..



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం కాప్రా సర్కిల్లో ఆకస్మిక పర్యటన చేశారు. అందులో భాగంగా ప్రస్తుతం నగరంలో దోమల నియంత్రణలో భాగంగా ఎంటమాలజీ విభాగం నుండి తీసుకుంటున్న చర్యలను ప్రత్యక్షంగా తనిఖీలో భాగంగా పరిశీలించి తెలుసుకున్నారు.కాప్రా సర్కిల్ వంపుగూడ గౌరీనాథ్ పురంలో మరియు బ్యాంక్ కాలనీలో దోమల లార్వాలు అభివృద్ధి చెందుటకు అనుకూలంగా ఉన్న నీటి గుంతల లో దోమ లార్వాల డెన్సిటీని పరిశీలించారు. అక్కడ దోమల మందును పిచికారి చేయడం ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది. కాప్రా డిప్యూటీ కమిషనర్ను కాప్రా సర్కిల్లో దోమలు అభివృద్ధి చెందడానికి అనుకూలంగా ఉన్న ఐడెంటిఫైడ్ ప్రాంతాలు ఎన్ని ఉన్నాయని అడుగగా అధికారులు 55 ఐడెంటిఫైడ్ లొకేషన్స్ ఉన్నట్టుగా తెలియజేశారు, ఇంకా సర్వే ముమ్మరం చేసి దోమలు అభివృద్ధి చెందే ప్రాంతాలను ఇంకా గుర్తించవలసిందిగా ఆదేశించారు. స్థానిక ప్రజలను అడుగగా ఇప్పుడు దోమలు చాలా తగ్గాయని స్థానికులు కమిషనర్ కి తెలియజేశారు. ప్రజలు అక్కడ నీరు నిలవకుండా ఉండడానికి డ్రైనేజీ పైప్ లైన్ లైన్ వేయమని కోరగా అది హెచ్ ఎం డబ్ల్యు ఎస్ విభాగం పరిధిలో వస్తుందని ఆ విభాగం అధికారులతో మాట్లాడి పని అయ్యేట్టుగా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి మరియు డి ఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రవి ఏఈ ఎంటమాలజీ రమేష్ సాలరీ సూపర్వైజర్ సుదర్శన్, జవాన్ కృష్ణ పాల్గొన్నారు. అనంతరం జనన గణన





సర్వే జరుగుతున్న తీరును పద్మశాలి టౌన్షిప్ మరియు ఆదర్శనగర్ కాలనీలలో స్వయంగా ఫీల్డ్ లోకి వెళ్లి, ఎ న్యూమరేటర్లను, సూపర్వైజర్ లను అడిగి తెలుసుకుని డిప్యూటీ కమిషనర్ మరియు సర్వే సిబ్బందికి త్వరగా సర్వే కంప్లీట్ చేయుటకు పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో.. ఎయిమ్స్ స్థాయి వైద్యం

## కేసీఆర్ సారథ్యంలో టిమ్స్ హాస్పిటల్స్‌కు శ్రీకారం

- రేవంత్ రెడ్డి పాలనలో నత్త నడకగా పనులు
- సనత్ నగర్ టిమ్స్‌లో కేటీఆర్ పర్యటన
- ఇక్కడ వైద్య సేవలు వెంటనే ప్రారంభించాలని డిమాండ్




**(వాస్తవ తెలంగాణ )** హైదరాబాద్ నగర ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్యం అందించాలనే లక్ష్యంతో నాడు బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ టిమ్స్ హాస్పిటల్స్ ఏర్పాటు చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. గతంలో గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వ ఆసుపత్రులే ప్రధాన ఆధారమైతే, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అత్యాధునిక టిమ్స్ హాస్పిటల్స్ అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్ ఎర్రగడ్డలోని టిమ్స్ ఆస్పత్రి పనులను శుక్రవారం ఉదయం కేటీఆర్ పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "హైదరాబాద్‌లోఎయిమ్స్థాస్థాయవైద్యంఅందించేలా టిమ్స్‌ను ఆలోచించి రూపకల్పన చేశాం" అని తెలిపారు. సనత్‌నగర్ టిమ్స్ కోసం 22 ఎకరాల విస్తీర్ణాన్ని వినియోగించామని పేర్కొన్నారు. అత్యాధునిక టెక్నాలజీ, ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో హాస్పిటల్ నిర్మాణం చేపట్టామని వెల్లడించారు.

### మెరుగైన వైద్యం అందించాలనే..

ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులకు పోటీగా పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతోకేసీఆర్ప్రభుత్వం టిమ్స్‌ను తీసుకువచ్చిందని అన్నారు. హైదరాబాద్‌లో సనత్‌నగర్, ఎల్‌బీనగర్, ఆల్వాల్ ప్రాంతాల్లో టిమ్స్ హాస్పిటల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. వరంగల్‌లో 2000 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. నిమ్స్ ఆసుపత్రిని కూడా భారీ స్థాయిలో విస్తరణ పనులుమొదలుపెట్టామనిచెప్పారు.సనత్‌నగర్ టిమ్స్‌లో మొత్తం మూడు బ్లాకులు నిర్మించామనితెలిపారు.300ఐసీయూ బెడ్స్‌తో అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. రోగుల బంధువుల కోసం ప్రత్యేక ధర్మశాల ఏర్పాటు చేశామని తెలిపారు. రూ.1200 కోట్ల వ్యయంతో టిమ్స్ నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. "కేసీఆర్ ప్రభుత్వం కొనసాగి ఉంటే ఈ ఆసుపత్రి రెండేళ్ల క్రితమే పూర్తయ్యేది" అని తెలిపారు.

### 16 అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు..

ఈ టిమ్స్‌లో 16 అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేశామని కేటీఆర్ తెలిపారు. ఎంఆర్ ఐ, సీటీ స్కాన్ తో సహా అన్ని డయాగ్నస్టిక్ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ప్రత్యేక వీఐపీ సూట్స్ కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కిడ్నీ సంబంధిత వ్యాధులపై ప్రత్యేక పరిశోధనలు జరిగేలా సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. దేశంలోనే అత్యధిక వైద్య సిబ్బందితో కూడిన ప్రభుత్వవైద్యవ్యవస్థగా టిమ్స్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. "టిమ్స్ హాస్పిటల్ డిజైన్ దేశంలోనే అత్యుత్తమ ప్రభుత్వ వైద్య నిర్మాణాల్లో ఒకటి" అని కేటీఆర్ పేర్కొన్నారు. అత్యవసర సేవల కోసం ప్రత్యేక ఎమర్జెన్సీ ర్యాంప్ నిర్మించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 350 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసి ప్రజలకు చేరువలో వైద్యం అందించామని గుర్తుచేశారు. మిగిలిన నిర్మాణ పనులను ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.

# మెట్రో స్టేషన్ సమీపంలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



**కూకట్ పల్లి మే 15 (వాస్తవ తెలంగాణ )**కూకట్‌పల్లి పోలీసులు బాలానగర్ మెట్రో స్టేషన్ సమీపంలో గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయానికి పాల్పడుతున్న ఒక వ్యక్తిని నమ్మదగిన సమాచారంతో ఎస్.ఐ వి. తుకారాం సిబ్బంది మెట్రో పిల్లర్ నెం. 863 వద్ద ఖాళీ ప్రదేశం లో గంజాయి విక్రయానికి ప్రయత్నిస్తున్న మాదరబోయిన సాయి కుమార్ (24) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి సుమారు 907 గ్రాముల గంజాయి, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. అతని విచారించగా ఒరిస్సా లో పూర్ణచంద్ర వద్దనుండి గంజాయి తీసుకు వచ్చి ఎక్కువ దరకు తనకు తెలిసిన సాయి కృష్ణ, టక్కు అనే వ్యక్తులకు అమ్మటానికి ప్రయత్నిస్తుండగా కూకట్ పల్లి పోలీస్ వారు పట్టికొని ఎన్ డి పి ఎస్ కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

# డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గణేష్ నగర్ కాలనీలలో నివసించే ఫాతిమా(74) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. సంతోష్ ముదిరాజ్, షౌకత్ అలీ మున్నా, సోమేశ్, మహేందర్, కరీమ్, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇంటి ప్రవేశాలకి హాజరైన టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సదాశివపేట మండలంలోని గ్రామాలలో బాబిలిగామ ఆత్మకూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇంటి ప్రవేశాలకి హాజరైన టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు. చాట్ల సిద్దన్న, సేవాదళ్ అధ్యక్షులు సందీప్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ . ఆత్మకూరు సర్పంచ్ నికిత బింబాదర్ చారి, ఉప సర్పంచ్ అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యూసుఫ్, బాబిలిగామ మాజీ సర్పంచ్ గోపాల్, సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మండల నాయకులు మాణిక్ రెడ్డి ,నర్సింలు, రాజు, చింటూ గౌడ్, బసవరాజ్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు బొబ్బిలిగామ లబ్ధిదారులు ఎం మనోహర కృష్ణ , ఆత్మకూర్ లబ్ధిదారులు శివమ్మ భూమయ్య, ఈ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడంతో చాలా ఆనందం వ్యక్తం చేశారు.

# నీలం మధు కవిత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** నీలం మధు – కవిత దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ లోని ఆయన నివాసంలో నిర్వహించిన శ్రీ సుదర్శన నరసింహ హవన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. లోక కల్యాణార్థం, ఆయురారోగ్య ఐశ్వర్య సిద్ధి కోసం చేపట్టిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం శుక్రవారం ఉదయం 10 గంటలకు వేద పండితుల మంత్రోచ్చారణలతో ఘనంగా ప్రారంభమైంది. శాస్త్రోక్తంగా సాగిన ఈ మహోత్సవంలో భాగంగా తొలుత ఏ కార్యమైనా విఘ్నాలు లేకుండా సాగాలని కోరుతూ విశ్వక్సేన ఆరాధనను నిర్వహించారు. అనంతరం పూజా ద్రవ్యాలను, ప్రాంగణాన్ని పవిత్రం చేస్తూ పుణ్యాహవాచనం జరిపారు. ఈ వేడుకలో ప్రధాన ఘట్టమైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి అభిషేకం నేత్రపర్వంగా సాగింది. పంచామృతాలు, పవిత్ర జలాలతో స్వామివారిని అభిషేకించిన వేద పండితులు, అనంతరం ప్రధాన కుంభారాధన నిర్వహించి దైవ శక్తిని కలశంలోకి ఆహ్వానించారు. కార్యక్రమ పరాకాష్టగా శ్రీ సుదర్శన నరసింహ మహా యాగాన్ని వైభవంగా తలపెట్టారు. హోమ గుండంలో హవిస్సులను సమర్పిస్తూ, లోకంలోని సకల పీడలు తొలగి శాంతి సౌఖ్యాలు వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు చేశారు. తమ వివాహ వార్షికోత్సవం రోజున ఆధ్యాత్మిక మార్గంలో ఈ యాగం నిర్వహించిన నీలం మధు – కవిత దంపతులను విచ్చేసిన అతిథులు, బంధుమిత్రులు అభినందించారు.



# ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి






**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలోని ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో గల లేక్ వ్యూ కాలనీలో శుక్రవారం రక్షిత మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో నూతన బోర్లు, ట్యాంకర్లు సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ, జలమండలి జిఎం శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం శివ, ఇంజనీరింగ్ డిఈ వెంకటరమణ, కాలనీ అధ్యక్షుడు విజయ్, తదితరులు పాల్గొన్నారు.


# ఐటి శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన బండి రమేష్



**కూకట్‌పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** టిపిసిసి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకే ఇచ్చి శాలువాతో మంత్రిని రమేష్ సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి రమేష్ ను అభినందించారు. కార్పొరేషన్ ద్వారా వచ్చే నిధులను ఉపయోగించి పేద ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మంత్రి కి రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# మొబైల్ టవర్ పనులు నిలిపివేయాలంటూ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం





**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ వడ్డెర కాలనీలో మొబైల్ టవర్ ఏర్పాటు చేయడానికి ప్రస్తుతం పనులు జరుగుతున్న విషయాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇంతకుముందు కూడా ఈ విషయంపై సంబంధిత అధికారులకు విన్నవించిన పట్టించుకో లేదని, ఈ టవర్ ఏర్పాటు చేయడం వల్ల రేడియేషన్ వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని సమీప గృహాలకు భద్రత సమస్యలు ఏర్పడవచ్చు అని స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావున టవర్ పనులను వెంటనే నిలిపివేయాలంటూ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు.

# ముందస్తు పరీక్షలతోనే క్యాన్సర్ నిర్మూలన

## – మున్సిపల్ చైర్మన్ చిన్న పాపని కుమార్ గౌడ్



**గుమ్మడిదల వాస్తవ తెలంగాణ న్యూస్** వ్యాధులను ముందస్తుగా గుర్తించడం ద్వారానే పూర్తి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్న పాపని కుమార్ గౌడ్ తెలిపారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం, ఏఐజి హాస్పిటల్, గ్రాన్యూల్స్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎస్. మధుకర్ పర్యవేక్షణలో ఉచిత రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుమార్ గౌడ్ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. క్యాన్సర్ వంటి వ్యాధుల పట్ల భయం వీడి, స్క్రీనింగ్ పరీక్షల ద్వారా ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన చికిత్స పొందాలని తెలిపారు. గ్రామీణ ప్రాంత మహిళలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు.డాక్టర్ మధుకర్ పర్యవేక్షణలో సుమారు 75 మంది మహిళలకు వైద్య బృందం పూర్తిస్థాయిలో పరీక్షలు నిర్వహించింది. పరీక్షలకు సంబంధించిన నివేదికలను మూడు రోజుల్లో అందజేయనున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ నెల 19న దోమడుగు వార్డు కార్యాలయంలో తదుపరి విడత శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆ ప్రాంత మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కుమార్ గౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు కత్తుల రమేష్, విజయలక్ష్మి, జైపాల్ రెడ్డి, సురభి కుమార్ గౌడ్, నాయకులు పొన్నాల శ్రీను, చప్పటీ మహేశ్, హెచ్.ఈ.ఓ శ్రీనివాస్, ఏఎన్ఎంలు శశికళ, మణెమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీసు అకాడమీతో గీతం కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ అవగాహనా ఒప్పందం



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్.పి.పి) శుక్రవారం రాజా బహద్దూర్ వెంకట్ రామిరెడ్డి (ఆర్బీవీఆర్ఆర్) తెలంగాణ పోలీసు అకాడమీతో అవగాహనా ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. విద్యా సంస్థలు, చట్ట అమలు సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేస్తూ కుదుర్చుకున్న ఈ ఎంవోయూ పత్రాలను పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్త్, గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ లాంఛనంగా పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఆ ఇద్దరు ప్రముఖులు మాట్లాడుతూ, ఈ భాగస్వా మ్యాన్ని స్వాగతించారు. విధాన పరిశోధన, పరిపాలన అధ్యయనాలు, నాయకత్వ అభివృద్ధి, సామర్థ్య నిర్మాణాన్ని ప్రోత్సహించడంలో పోలీసు శిక్షణా సంస్థలు, విద్యా సంస్థల మధ్య సహకార కార్యక్రమాల ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు. ప్రజా విధానం, పరిపాలన, నాయకత్వం, చట్ట అమలు పద్ధతులు వంటి కీలక రంగాలలో జ్ఞాన మార్పిడిని సులభతరం చేయడం, సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ భాగస్వామ్యం యొక్క లక్ష్యం. ఈ సహకారంలో భాగంగా, రెండు సంస్థలు కలిసి పోలీసు అధికారులు, సిబ్బంది కోసం శిక్షణా కార్యక్రమాలు, కార్యశాలలు, చర్చాగోష్ఠులు, సమావేశాలను నిర్వహిస్తాయి. పోలీసు అకాడమీ లోని శిక్షణా కార్యక్రమాలకు కె.ఎస్.పి.పి. అధ్యాపకులు తమ విద్యా నైపుణ్యాన్ని అందిస్తారు. అదే సమయంలో ఈ అవగాహన ఒప్పందం అధ్యాపకులు, నిపుణులు, వనరుల వ్యక్తుల మార్పిడికి కూడా వీలు కల్పిస్తుంది. ఈ సహకారం సైబర్ చట్టం, సైబర్ భద్రత, మానవ హక్కులు, రాజ్యాంగ చట్టం, ప్రజా విధానం, పరిపాలన, నాయకత్వం, నిర్వహణ వంటి కీలక రంగాలపై దృష్టి సారిస్తుంది. ఈ చొరవ, వృత్తిపరమైన విద్యను బలోపేతం చేయడానికి, సమకాలీన పరిపాలన, పోలీసింగ్ సవాళ్లకు అంతర్-విషయ విధానాలను ప్రోత్సహించడానికి ఉన్న ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. తొలుత, తెలంగాణ పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ (ఇన్-సర్వీస్) జి.కవిత స్వాగతోపన్యాసం చేస్తూ, వృత్తి విద్యాభ్యాసం, ప్రజా విధాన భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో సంస్థాగత భాగస్వామ్యాల ప్రాముఖ్యతను ప్రధానంగా ప్రస్తావించారు. తెలంగాణ పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ (ఓడీ) పి. శ్రీరామమూర్తి వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమానికి కె.ఎస్.పి.పి. తరఫున జనరల్ మేనేజర్ (ప్రోగ్రామ్స్) శివాంగి శర్మ, ప్రోగ్రామ్స్ మేనేజర్ (ఎంపీపీ) శివాంగి పాండే తదితరులు హాజరయ్యారు.

# పారిశ్రామికాభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి






**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి ప్రాంతంలో పరిశ్రమలస్థాపనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ విశేష కృషి.ఇందిరాగాంధీ మొదలు ఇప్పటి వరకు పారిశ్రామికాభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.రానున్న రోజుల్లో సంగారెడ్డి ప్రాంతానికి మరిన్ని పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నాం.కేజేఎస్ పరిశ్రమ వల్ల 1,600 మందికి ప్రత్యక్షంగా ఉపాధి దొరకనుంది.సంగారెడ్డి ప్రజలను తనను ఓడిగొట్టినందునే నిర్మలకు టీజీఐఐసీ ఛైర్ పర్సన్ పదవివచ్చింది.సంగారెడ్డి ప్రాంతంలో పరిశ్రమల స్థాపన విషయమై ఏడాది కాలంగా ఎంతో కృషి చేస్తూ వస్తున్నాం,సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర్ రాజనర్సింహ సహకారం వల్ల వేగంగా పనులు జరుగుతున్నాయి.సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం తొగర్ పల్లి గ్రామంలో కేజేఎస్ పరిశ్రమ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర్ రాజనర్సింహ, ఎంపీలు సురేష్ షెట్కార్, మాధవనేని రఘునందన్ రావు, ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, కేజేఎస్ సంస్థ ఎండీ గిరీష్ తదితరులు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడారు. సంగారెడ్డి లో వేల మంది మహిళలకు ఉపాధి కల్పించే పరిశ్రమ రావడం సంతోషంగా ఉంది. సంగారెడ్డి ప్రజలు నన్ను ఓడించినందుకు నిర్మలకు టీజీఐఐసీ ఛైర్ పర్సన్ పదవి వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర్ రాజనర్సింహ ఈ నిర్ణయం తీసుకున్నారు. నన్ను అడగకుండానే వారు నిర్మలకు టీజీఐఐసీ ఛైర్ పర్సన్ పదవి ఇచ్చారు.సంగారెడ్డి ప్రాంతంలో పరిశ్రమల స్థాపన జరగాలి. ఎక్కువ మందికి ఉపాధి దొరకాలి అనే లక్ష్యంతో మేం ఏడాది కాలంగా అన్ని రకాల ప్రయత్నాలు చేస్తూ వచ్చాం. ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నాం. ఈ క్రమంలో తాము పరిశ్రమ పెడతామని కేజేఎస్ సంస్థ ఎండీ గిరిష్ ముందుకొచ్చారు. పరిశ్రమ వల్ల ఎంత మందికి ఉపాధి వస్తుందని నేను ఆయనను అడిగాను. 1,600 మందికి ఉపాధి దొరుకుతుందని, అందులోనూ 1,000 మంది మహిళలకు అవకాశం ఉంటుందని ఆయన తనకు చెప్పారు. ఈ పరిశ్రమ వల్ల ప్రధానంగా తొగర్ పల్లి, అలియాబాద్, కొండాపూర్ ప్రాంతాల వారికి ఉపాధి దొరుకుతుంది అని అన్నారు.వీరితో పాటు సంగారెడ్డి చుట్టుపక్కల ఉన్న వారికి కూడా ఉపాధి లభించనుంది.ఇదొక చక్కని అవకాశం. సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు కూడా మాకు ఫ్రీడం ఇచ్చారు. పనులు వేగంగా జరిగేలా వారు అధికారులకు సూచనలు చేశారు. దీంతో పరిశ్రమల స్థాపన వేగంగా జరుగుతోంది.సంగారెడ్డికి చాలా పెద్ద చరిత్ర ఉంది. నాడు ఇందిరా గాంధీ మెదక్ ఎంపీగా, ప్రధానిగా ఉంటూ ఈ ప్రాంతంలో బీడీఎల్, ఓడీఎఫ్ లాంటి ఎన్నో పరిశ్రమలు స్థాపించారు. అనంతర కాలంలో బాగారెడ్డి, పి.రామచంద్రారెడ్డి, అలాగే మంత్రి దామోదర్ రాజనర్సింహ తండ్రి కూడా ఈ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేశారు. ప్రజలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సర్వీస్ అందిస్తోంది. తొగర్ పల్లిలో ఇంత మందికి ఉపాధి కల్పించేలా పరిశ్రమ త్వరలోనే అందుబాటులోకి రానుండటం నాకు చాలా సంతోషాన్నిస్తోంది.సంగారెడ్డి జిల్లాలోని ఇంకా చాలా చోట్ల పరిశ్రమలు నెలకొల్పి, స్థానికులకు ఉపాధి కల్పించేలా కృషి కొనసాగిస్తాం అని అన్నారు.

# శశికళ యాదవ రెడ్డి సన్మానించిన కైతలపురం రాములు

-- అమీన్‌పూర్ సర్పంచ్‌గా విశేష సేవలు అందించిన శశికళ యాదవ రెడ్డి

-- గత సేవలను కొనియాడిన రాములు






**అమీన్ పూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమితులైన శశికళ యాదవ రెడ్డి ను పటాన్ చెరు నియోజకవర్గం స్వేరో నెట్వర్క్ ఇంచార్జ్ కైతలాపురం రాములు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం మర్యాదపూర్వక వాతావరణంలో జరిగింది.ఈ సందర్భంగా కైతలాపురం రాములు మాట్లాడుతూ.. శశికళ యాదవ రెడ్డి ప్రజలతో మమేకమై పనిచేసే నాయకురాలని కొనియాడారు. గతంలో అమీన్‌పూర్ సర్పంచ్‌గా రెండు సార్లు బాధ్యతలు నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షురాలిగా కూడా సమర్థంగా సేవలందించారని గుర్తుచేశారు. ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వం ఆమెదని తెలిపారు. అలాంటి సేవా భావం కలిగిన నాయకురాలిపై నమ్మకం ఉంచి తెలంగాణ ప్రభుత్వం మహిళా కమిషన్ సభ్యురాలిగా బాధ్యతలు అప్పగించడం అభినందనీయం అని అన్నారు.ఇకపై కూడా మహిళల సమస్యల పరిష్కారంలో శశికళ యాదవ రెడ్డి కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అనూష, నర్సింగ్ గౌడ్, స్వేరో నెట్వర్క్ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జన్మదిన సందర్భంగా అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జన్మదిన సందర్భంగా అనాధ ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేసిన వీఖ్ ఫౌండేషన్ బృందం..పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జన్మదిన సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని శివానగర్ వద్ద గల శిరీష మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ నందు వీఖ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మెట్టు కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీఖ్ ఫౌండేషన్ బృందం వారు ఆశ్రమంలోని పిల్లల చేత కేక్ కట్ చేయించి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు, అనంతరం ఆశ్రమంలోని పిల్లలందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ సహోదరులు మెట్టు ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జన్మదిన సందర్భంగా శిరీష మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ నందు గల పిల్లలతో పాటు మెట్టు కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను వీఖ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఆడంబరాలకు పోకుండా ఇలా అనాధ పిల్లల మధ్య పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మెట్టు ఎల్లేష్ యాదవ్ , ఆల్విన్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ , మాజీ వార్డ్ కమిటీ మెంబర్ నవీన్ రెడ్డి ,కార్ రాజు, మెట్టు కళ్యాణ్ యాదవ్ , సన్నీ యాదవ్ , అఫ్జల్ ,వీఖ్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# రాయల్ లుక్‌లో ప్రగ్యాజైశ్వాల్

## చాక్లెట్ బ్రౌన్ డ్రెస్సులో హొయలు

తెలుగు తెరపై 'కంచె'తో క్లాస్ లుక్, 'అఖండ'తో మాస్ హిట్ అందుకున్న పొడుగుకాళ్ల సుందరి ప్రగ్యా జైస్వాల్, సోషల్ మీడియాలో మరోసారి హీట్ పెంచేసింది. తాజాగా ఆమె షేర్ చేసిన "కోకో కోచర్" ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. చాక్లెట్ బ్రౌన్ డ్రెస్సులో రాయల్ లుక్: ప్రగ్యా ఈసారి ఎంచుకున్న డ్రెస్ చాలా వెరైటీగా ఉంది. ప్రముఖ డిజైనర్ బబితా మల్కాని డిజైన్ చేసిన ఈ 'చాక్లెట్ బ్రౌన్ కోచర్' డ్రెస్ ఆమె ఫిగర్‌కు పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యింది. ఇక ప్రీమియం సాటిన్ మరియు ఫాయిల్ జార్జెట్ ఫ్యాబ్రిక్‌తో రూపొందించిన ఈ గౌన్, ప్రగ్యాకు ఒక లగ్జరీ లుక్‌ను ఇచ్చింది. ముఖ్యంగా ఆ డ్రెస్సు రంగు ఆమె స్కిన్ టోన్‌కు మరింత గ్లోను జోడించింది. ఈ డ్రెస్సులో డిజైనర్ చూపించిన క్రియేటివిటీ అద్భుతం. బాడీ పార్ట్ దగ్గర సన్నని పైపులు మరియు థ్రెడ్ ఎంబ్రాయిడరీతో మెరుపులు జోడించారు. హై సైడ్ స్లిట్ ఉండటంతో ప్రగ్యా మరింత గ్లామరస్‌గా కనిపిస్తోంది. ఇక ఒక వైపు నేలను తాకేలా ఉన్న లాంగ్ టెయిల్ ఈ డ్రెస్‌కు ఒక 'మోడరన్ యువరాణి' కళను తెచ్చిపెట్టింది. దీనికి తగ్గట్టుగా ఆమె ధరించిన జ్యువెలరీ కూడా హైలైట్‌గా నిలిచింది.



# ఓటీటీలో దురంధర్


## పాక్‌లో భారత్ స్పై అరాచకం

- నెట్ ఫిక్స్‌లో అంతర్జాతీయ స్ట్రీమింగ్
- 3.52 గంటలు సుదీర్ఘ అన్‌కట్ వర్షన్
- ఇండియా రైట్స్ జియో హాట్ స్టార్‌కి
- ఐపీఎల్ ముగిసిన తర్వాతే స్ట్రీమింగ్

ప్రముఖ డైరెక్టర్ ఆదిత్యధర్ దర్శకత్వంలో రణవీర్ సింగ్ హీరోగా .. గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం ధురంధర్. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతాకాదు. బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన ఈ సినిమాకి కొనసాగింపుగా.. మార్చి 19వ తేదీన ధురంధర్ 2 అంటూ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఈ సినిమా అంతకుమించి కలెక్షన్స్ వసూలు చేసింది.. సుమారుగా రూ.1900 కోట్లకు పైగా వసూళ్లను సాధించిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీ ఇండియాలోనే కాకుండా విదేశీ పరంగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ముఖ్యంగా పాకిస్తాన్ వంటి దేశాలలో కూడా ఈ సినిమా సత్తా చాటింది. అలాంటి ఈ సినిమా కోసం దేశీయంగానే కాకుండా విదేశీ ప్రియులు కూడా మంత్రముగ్ధులయ్యారు. ఓటీటీ స్ట్రీమింగ్ కోసం ఎంతగానో ఎదురు చూశారు..ఇక ఎదురుచూపుకు తెరదించుతూ.. ఎట్టకేలకు ఈ సినిమాను అందుబాటులోకి తీసుకొచ్చారు. కానీ అసలు ట్విస్ట్ తెలిసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం. అసలు విషయంలోకి వెళ్తే.. ఈ సినిమా ఓటీటీ హక్కుల విషయంలో జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ ల మధ్య విభజన జరిగింది. ముఖ్యంగా విదేశీ ఓటీటీ హక్కులను బడా ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకోగా.. మన ఇండియాలో జియో హాట్ స్టార్ దక్కించుకుంది. ఇక్కడ సర్ప్రైజ్ ఏమిటంటే థియేటర్లలో చూడని సన్నివేశాలను కూడా కలిపి ఇక్కడ "రా అండ్ ఉండేఖా "అనే ట్యాగ్ లైన్ తో సుమారుగా 3 గంటల 52 నిమిషాల సుదీర్ఘ అన్ కట్ వెర్షన్ ను విడుదల చేసింది. దీనితో ఇంటర్నేషనల్ ఆడియన్స్ లో ఈ సినిమాపై మరింత క్రేజ్ పెరిగింది . ఇక ప్రస్తుతం ఇండియాలో డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను జియో హాట్ స్టార్ దక్కించుకున్నప్పటికీ.. ఇండియాలో మాత్రం ఈ సినిమా స్ట్రీమింగ్ ను ఇంకా ప్రారంభించలేదు. దీనికి రెండు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం జియో హాట్ స్టార్ లో ఐపీఎల్ ప్రసారాలు జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే ఒక భారీ సినిమాను విడుదల చేస్తే వ్యూయర్ షిప్ తగ్గే అవకాశం ఉంది. అందుకే ఐపీఎల్ హడావిడి తగ్గాకే ఈ సినిమాను రిలీజ్ చేయాలని ఓటీటీ ప్లాట్ఫామ్ ఆలోచిస్తున్నట్లు సమాచారం.

# పవర్‌ఫుల్ పహిల్వాన్

- పెద్దిలో కన్నడ సూపర్ స్టార్
- కీలక రోల్‌లో శివరాజ్ కుమార్




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది'. తాజాగా ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన టీజర్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్ ఈ చిత్రంలో ఒక కీ రోల్‌లో కనిపించబోతున్న విషయం తెలిసిందే. తాజాగా చిత్ర బృందం ఆయనకు సంబంధించిన పాత్రను పరిచయం చేస్తూ ఈ టీజర్‌ను రిలీజ్ చేసింది.

### గౌర్నాయుడు.. పవర్ ఫుల్ పహల్వాన్!

గ్రామీణ నేపథ్యంలో సాగే అచ్చమైన మట్టి కుస్తీ నేపథ్యంలో ఈ టీజర్‌ను రూపొందించారు మేకర్స్. ఇందులో శివరాజ్‌కుమార్ అదిరిపోయే మేకోవర్ తో కనిపించారు. శివరాజ్‌కుమార్, రామ్ చరణ్ కాంబినేషన్‌లో రాబోతున్న యాక్షన్ సన్నివేశాలు ఈ సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని ఈ టీజర్ చూస్తే అర్థమవుతోంది. ఈ మూవీకి ఆస్కార్ విజేత ఏ.ఆర్.రెహమాన్ సంగీతాన్ని అందిస్తుండటం విశేషం. టీజర్‌లో ఆయన అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మరో లెవల్‌లో ఉంది. తాజాగా గౌర్నాయుడికి సంబంధించిన టీజర్‌తో పాటు చిత్ర బృందం మరో కీలక ప్రకటన కూడా చేసింది. మరో నాలుగు రోజుల్లో పూర్తి స్థాయి ట్రైలర్‌ను రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించింది. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం జూన్ 4, 2026న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంపై మెగా అభిమానులతో పాటు సగటు సినిమా ప్రేమికులకు భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం సినిమా ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.



# వెండితెరపై కొత్త సరుకు!

- టాలీవుడ్‌లో ల్యాండింగ్
- బాలీవుడ్ నుంచి దిగిపోతున్న భామలు

చూస్తుంటే చాలా రోజుల తర్వాత తెలుగు ఇండస్ట్రీలో హీరోయిన్ల కష్టాలు కాస్త తీరేలా కనిపిస్తున్నాయి. అలాగని వెల్లువలా వచ్చేస్తున్నారని కాదు.. 2026లో కొత్తమ్మాయిల సందడి అయితే బాగానే కనిపిస్తుంది. పైగా వీళ్లందరూ క్రేజీ సినిమాలే చేస్తున్నారు. హిట్టు ఫ్లాపులతో సంబంధం లేకుండా క్లిక్ అయ్యేలా కనిపిస్తున్నారు. మరి ఎవరా కొత్త ముద్దుగుమ్మలు..? రషా తడాని.. టాలీవుడ్‌లో కొంతకాలంగా బాగా వినిపిస్తున్న పేరు ఇది. ఘట్టమనేని వారసుడు జయకృష్ణ హీరోగా పరిచయం అవుతున్న ఈ సినిమాతోనే రవీనా టాండన్ కూతురు రషా కూడా ఎంట్రీ ఇస్తున్నారు. ఆల్రెడీ ఉయ్ అమ్మా అంటూ ఇండియాను ఊపేసిన ఈ బ్యూటీ.. శ్రీనివాస మంగాపురంతో కుర్రాళ్ల గుండెల్ని బాగానే డిస్టర్బ్ చేస్తున్నారు. రషా తడాని తర్వాత అంతగా వినిపిస్తున్న మరో పేరు సారా అర్జున్. ఇప్పటికే ధురంధర్‌తో ఇండియా మొత్తం పాపులర్ అయిన ఈ బ్యూటీ.. ఈ మధ్యే యుఫోరియాతో తెలుగు తెరకు పరిచయం అయ్యారు. ఇక ఫౌజీ బ్యూటీ ఇమాన్వి ఇస్మాయిల్ సైతం ఇదే ఏడాది ఇండస్ట్రీకి పరిచయం కానున్నారు. ఫౌజీ విడుదలకు ముందే.. ఇమాన్వీకి అవకాశాలు క్యూ కడుతున్నాయి. కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ సైతం డ్రాగన్ సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తున్నారు. సినిమా 2027లో వస్తున్నా.. టీజర్ మే 20నే రానుంది. అలాగే వైజయంతి మూవీస్, గీతా ఆర్ట్స్ లాంటి లెజెండరీ బ్యానర్స్ నుంచి సాత్విక వీరవల్లి అనే తెలుగమ్మాయి ఇండస్ట్రీకి పరిచయం కానున్నారు. అలాగే సంబరాల ఏటిగట్టుతో ఐశ్వర్య లక్ష్మి టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారు. మరి వీళ్లంతా ఎలాంటి మాయ చేస్తారో చూడాలిక.




# టాలీవుడ్ మెచ్చింది!

- హిట్లతో దూసుకుపోతున్న తెలుగమ్మాయి
- వరుస అవకాశాలతో బిజిబిజీగా మానస

తెలుగమ్మాయి మానస వారణాసి కెరీర్ ఇప్పుడు టాప్ గేర్‌లో ఉంది. మహేష్ బాబు మేనల్లుడు గల్లా అశోక్ సరసన 'దేవకీ నందన వాసుదేవ' సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన ఆమె, తన అందం మరియు నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్‌గా సంతోష్ శోభన్ హీరోగా నటించిన 'కపుల్ ఫ్రెండ్లీ' మూవీతో మరో హిట్ తన ఖాతాలో వేసుకుంది. ఈ వరుస విజయాలే ఆమెను మెగా ప్రాజెక్ట్ వరకు తీసుకెళ్లాయి. యువ హీరోయిన్ అయితే బాగుంటుందని భావించిన దర్శకులు, మానస వైపు మొగ్గు చూపినట్లు సమాచారం. తాజాగా మానస మెగా కాంపౌండ్ లోకి అడుగుపెట్టినట్లు సమాచారం. సాయిధర్మతేజ్ తాజాగా నటించనున్న మూవీలో ఛాన్స్ కొట్టేసినట్లు సమాచారం. శర్వానంద్ సరసన హీరోయిన్ నటించనుంది.. ఇక ఇప్పుడిప్పుడే టాప్ హీరోల కళ్లు మానస పడ్డాయి. అయితే టాప్ హీరోలందరూ ఈ ఏడాది అంతా బిజీగా ఉండటంతో అవకాశాల కోసం మానస వెయిట్ చేయాల్సిందే.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA
State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794